నేడు నర్సాపూర్‌కు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి రాక

మంత్రి చేతుల మీదుగా రేషన్ కార్డు పంపిణీ

నర్సాపూర్, జూలై 16, ప్రభాతవార్త: కార్మిక ఉపాధి, గనులు భూగర్భ శాఖ, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివ వివేక్ వెంకటస్వామి గురువారం నర్సాపూర్‌కు రానున్నారని ఆర్డీవో మహిపాల్‌రెడ్డి తెలిపారు. వివేక్ వెంకటస్వామి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి నర్సాపూర్ పట్టణం మీదుగా జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణానికి వెళ్తారన్నారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణా గార్డెన్‌లో నిర్వహించే కారన్యక్రమంలో పాల్గొని కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను అదేవిదంగా కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను మంత్రి వర్యులు పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. అంతేగాక నర్సాపూర్ పట్టణంలోపలు అభివృద్ధి పనులను సైతం ఆయన ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ మేరకు నర్సాపూర్‌లో మధ్యాహ్నం వరకు పట్టణంలో పలు కార్యక్రమంలో పాల్గొని మెదక్ వెళ్లను న్నట్లు తెలిపారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు డాక్టర్ వీవేక్ వెంకటస్వామి నర్సాపూర్ పట్టణానికి వస్తున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నాలని ఆర్డీవో మహిపాల్‌రెడ్డి తెలిపారు.

బాసర ట్రిపుల్ ఐటికి మోడల్ స్కూల్ విద్యార్థి

కోహెడ, జూలై 16, ప్రభాతవార్త : మండలం లోని నాగసముద్రాల గ్రామంలో గల తెలంగాణ మోడల్ (ఆదర్శ పాఠశాల) స్కూల్ జూనియర్ కళాశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి పబ్బతి రోహిణి బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహులు తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం రోజున విద్యార్థిని రోహిణిని ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ రవిందర్, అధ్యాపక బృధం శాలువాతో సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మంచిగా చదివి తల్లితండ్రులతో పాటు పాఠశాలకు గుర్తింపు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

విద్యార్థిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్

వివరాలు తెలుపుతున్న సిఐ మహేందర్‌రెడ్డి

గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్

-130 గ్రాముల గంజాయి స్వాధీనం

ములుగు, జులై 16 (ప్రభాతవార్త): సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, ములుగు పోలీసులు రైడ్ చేసి గంజాయి అమ్ముతున్న యువకుడిని అరెస్ట్ చేసినట్లు గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్ లో సిఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ములుగుకు చెందిన ఉప్పరి మణి కంఠ(25) స్థానిక మధువన్ వెంచర్ వద్ద గంజాయి అమ్మడమేగాక సేవిస్తున్నాడని నమ్మదగిన సమాచారం రావడంతో సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ సిబ్బందితో కలిసి రైడ్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడి నుంచి 130 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్, పల్సర్‌బైక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, అమ్ముతున్నారని తెలిస్తే వెంటనే టాస్క్ ఫోర్స్ అధికారులకు 8712667445, 8712667446, 8712667447 నెంబర్లకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్, పోలీస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో యువకుడి అదృశ్యం

నర్సాపూర్ జూలై 16, ప్రభాతవార్త: పనికి వెళ్లి వస్తానని చెప్పి ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన నర్సాపూర్ మండలం సీతారాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బి.లింగం కథనం ప్రకారం... సీతా రాంపూర్ గ్రామానికి చెందిన వెల్మెకన్నె నవీన్(26) నర్సాపూర్‌లోని ఇండి యన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. రోజు మాదిరి గానే ఈనెల ఒకటో తేదీన పెట్రోల్ బంక్‌కు వెళుతున్నానని చెప్పి వెళ్లా డని సాయంత్రం వరకు ఇంటికి రాలేదని తెలిపారు. కుటుంబ సభ్యులు నవీన్‌కు ఫోన్‌చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చిందని కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకులు చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికినా నవీన్ ఆచూకీ లభించలేదు. నవీన్ ఇంటి నుండి వెళ్లేటప్పుడు లైట్ గ్రీన్ డబుల్ కలర్ షర్ట్, వైట్ ప్యాంటు ధరించి గుండ్రం ముఖంగా ఉందని తెలిపారు. ఇన్ని రోజులుగా చుట్టు పక్కల అంతట బంధువుల వద్ద వెదికినందున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంలో ఆలస్యమైంది అన్నారు. అదృశ్యమైన నవీన్ అన్నయగు వెల్మెకన్నె జగన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి లింగం తెలిపారు.

ఇసుక అక్రమ డంప్‌పై టాస్క్‌ఫోర్స్ దాడి

120 టన్నుల ఇసుక, ట్రాక్టర్ స్వాధీనం

హుస్నాబాద్ రూరల్, జూలై 16, ప్రభాతవార్త : అక్రమంగా డంప్ చేసిన ఇసుకపై బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా 120 టన్నుల ఇసుకతో పాటు ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేటలో మిడిమలువుల సాంబరాజు ప్రభు త్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇసుక అక్రమంగా డంప్ చేశారని వచ్చిన విశ్వసనీయ మాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అధి కారులు దాడులు నిర్వహించినట్లు వివరించారు. ఈ విషయంలో అక్కన్న పేట ఎస్ఐ ప్రశాంత్ కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నారు. అయితే టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోకుండా ఎవరైనా ఇసుక,మట్టి, పిడిఎస్ రైస్‌లాంటివి రవాణా, నిల్వ చేయడంలాంటివి చేస్తే తమకు 8712667445, 8712667447, 8712667446 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ఇసుక డంప్‌ను స్వాదీనం చేసుకున్న పోలీసులు

మహిళలను కోటీశ్వరులను చేయడమే సిఎం లక్ష్యం

జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి బ్యూరో, జూలై 16, ప్రభాతవార్త : స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీ శ్వరులుగా మార్చాలన్న లక్ష్యంతోనే సిఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన ఇందిరా మహిళాశక్తి సంబరాల కార్యక్రమానికి వారు టిజిఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్యతో కలిసి ముఖ్య అతిథులు హాజరై మాట్లా డారు. ఈ సందర్భంగా కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని ప్రజాప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలపాటు రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేస్తామంటూ కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీశారు తప్ప ఏ ఒక్క రికి ఇవ్వలేదన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు మం జూరు చేసిందన్నారు. పది సంవత్సరాలలో జిల్లాలో, రాష్ట్రంలో ఒక్క రేషన్‌కార్డును గత ప్రభుత్వం ఇవ్వ లేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా సంగారెడ్డి జిల్లాకు 13 వేల పైచిలుకు రేషన్‌కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వర లో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో క్యాంటీన్ల ఏర్పాటు రాష్ట్రంలోని మొదటి పెట్రోల్ పంపు సంగారెడ్డిలో ఏర్పాటు చేయడంలాంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మహిళలుతో పాఠశాల గదుల నిర్మా ణం వంటి అభివృద్ధి పనులను మహిళా స్వయం సహాయక సంఘాలద్వారా చేపట్టనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అప్పుల పాలైనప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒకవైపు చక్కదిద్దుతూనే ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం చేయూత పథకం ద్వారా 25 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేకకార్యక్రమాలు చేపట్టారన్నారు. మహిళల సంక్షేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. 23 వేలకు పైగాఉన్న స్వయం సహాయక సంఘాలకు రూ.30 కోట్ల వడ్డీలేని రుణాలు అందుబాటులో ఉన్నట్లు తెలి పారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎరువులు మందులు పిచికారి కోసం వినియోగించే డ్రోన్లు, మహిళా క్యాబ్ డ్రైవర్ల శిక్షణ లాంటి కార్య క్రమాలు జిల్లాలో వినూత్నంగా చేపట్టి రాష్ట్ర లోనే ఆదర్శంగా నిలిచినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని 23 వేల స్వయం సహాయక సంఘాలకు 30 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరైనట్లు తెలిపారు. ఏడాది 460 ఇందిరా మహిళా శక్తి యూనిట్ల ఏర్పాటు కోసం ప్రణాళికల రూపొందించినట్లు తెలిపారు చిన్న చిన్న వ్యాపారా లను పెద్దపెద్ద వ్యాపారులుగా మార్చడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం తోడ్పాటు అందిస్తుంది అన్నారు. అనంతరం మంత్రులు సంగారెడ్డి నియో జకవర్గంలోని స్వయం సహాయక సంఘాల మహిళ లకు వడ్డీ లేని రుణాల చెక్కులను, మహిళా సంఘ సభ్యులకు ఋణ బీమా, ప్రమాద భీమా చెక్కు లను, బ్యాంక్ లింకెజీ ఋణాలను, అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలజగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పిడి డిఆర్‌డిఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు


లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

స్వయం సహాయక సంఘాల తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నాగేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్

నర్సాపూర్, జూలై 16, ప్రభాతవార్త: స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసి పేద మహిళల ఆర్థిక అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ మునిసిపాలిటీ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళాను నిర్వ హించడం జరిగింది. ఈ మేళాలో మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయ స్టాల్స్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు జిల్లా కలెక్టర్ నాగేష్ హాజరై మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘాల మహిళలను ఉత్పత్తులపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మేళ ద్వారా ఆ సంఘాల ప్రతిభ ప్రదర్శించడానికి వారి పరిధిని విస్తరించడానికి వారి సంస్థల స్థిరమైన అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి స్వయం సహాయక సంఘాల మహిళలు వారి ఉత్పత్తుల ద్వారా అభివృద్ధి చెంది మహిళ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా తయారుచేసిన ఉత్పత్తుల స్టాల్స్ పరిశీలించే ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డిని, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హనుమంత్‌రెడ్డిలను స్వయం సహాయక సంఘాలపై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ తో పాటు నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హనుమంత రెడ్డి, మెప్మా కోఆర్డినేటర్ దేవపాల, స్వయం సహాయక బృందాలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

నేడు జాతీయ ఎస్టీ కమిషన్ బృందం రాక

సిర్గాపూర్, జూలై 16, ప్రభాతవార్త: ఈ నెల 17న మండల పరిధిలోని గైరాన్ తండాకు జాతీయ ఎస్టీ కమిషన్ కమిషనర్ బృంధం రానున్నట్లు మండల తహసీల్దార్ హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు కమిషన్ బృందం చేరుకుని తండాలో రోడ్లు, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను సందర్శించనున్నట్లు, కార్యక్రమానికి ఆర్‌డిఓ అశోక చక్రవర్తి సైతం హాజరువుతున్నారన్నారు.

నేడు కోహెడలో రాష్ట్ర గవర్నర్ పర్యటన

స్టీల్ బ్యాంక్ ప్రారంభం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/కోహెడ, జూలై 16, ప్రభాతవార్త : కోహెడ మండల కేంద్రంలో ఈ నెల 17న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటిం చనున్నారు. గవర్నర్ రాక సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ హైమావతి నేతృత్వంలో జిల్లా అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 4 గంటలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కోహెడకు చేరుకొని లాంఛనంగా స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభిస్తారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గం మొత్తం విడతల వారిగా గ్రామ గ్రామాన స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయనున్నారు. నియోజకవర్గంలోని 276 మహిళా సంఘా లకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చడానికి తన తండ్రి పేరిట పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయనున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటి సారి గవర్నర్ విచేస్తుండడంతో భారీగా ఏర్పాట్లు చేశారు. అలాగే మండల పరిధిలోని బస్వాపూర్‌లో రాష్ట్ర మంత్రులు పెద్ద ఎత్తున్న అయిల్‌ఫాం మొక్కలు నాటడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

పటిష్టమైన బందోబస్తు : సిపి డా॥అనురాధ

కోహెడ మండల కేంద్రంలో రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో పటష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీపీ డాక్టర్ అనురాధ తెలిపారు. కోహెడ మండల కేంద్రంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభించనున్న గవర్నర్ సందర్శించే ప్రదేశాలు, సమావేశ ప్రదేశాన్ని పరిశీలించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 446 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడంజరుగుతుందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి : పిడిఎస్‌యు

సంగారెడ్డి మున్సిపాలిటీ, జూలై 16, ప్రభావతవార్త: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సం ఘం(పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు విడుదలచేయాలని కోరుతూ బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం ఏవోకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడారు. కార్య క్రమంలో పిడిఎస్‌యు జిల్లాఉపాధ్యక్షుడు సందీప్, నాయకులు శ్రీకాంత్ ఎం.ప్రవీణ్, ప్రశాంత్, అనిల్,దుర్గ ,ప్రసాద్ ,మల్లేష్, శైలజ, అశ్విని, మమత, సువాసిని, లలిత పాల్గొన్నారు.

కలెక్టర్ కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తున్న నాయకులు, విద్యార్థులు

సమాజాభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర

*** గ్రామీణ వ్యవస్థలో మహిళా సంఘాల పాత్ర అభినందనీయం * రూ.11 కోట్ల 8 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ * పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి * ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

పటాన్‌చెరు, జూలై 16, ప్రభాతవార్త: గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు సృష్టించి, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం తో పాటు సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సమైక్య సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని, ప్రభు త్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసు కోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 618 మహిళ సమైక్యలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు, 4255 మహిళ సమైక్య గ్రూపులకు మం జూరైన 11 కోట్ల ఎనిమిది లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను ఆయా గ్రూపులకు అందజేశారు. వివిధకారణాలతో మృతి చెందిన ఐదుగురు మహిళా సమైక్య సంఘాల సభ్యురాల కుటుంబా లకు 12 లక్షల 50 వేల రూపాయల విలువైన ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. వేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గం లో 7 వేలకుపైగా మహిళా సమైక్య గ్రూపులు పని చేయడం సంతోషకరమన్నారు. మహిళ చదువుతో పాటు ఆర్థిక క్రమశిక్షణ, స్వాతంత్ర్యం కలిగి ఉంటే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరుకుంటుందని, ఇందుకు మహిళా సమైక్య సంఘాలు సంపూర్ణ సహ కారం అందిస్తున్నాయని తెలిపారు. ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ లక్షల రూపాయల రుణ సౌకర్యం పొందుతూ కిరాణా దుకాణం మొదలుకొని పెట్రోల్ బంకులు నడిపే స్థాయికి మహిళా సంఘాలు చేరు కోవడం వారి కృషికి తార్కాణమని అన్నారు. ప్రపం చాన్ని మార్చే గొప్ప శక్తి మహిళలకు మాత్రమే ఉందని తన తల్లి ఎప్పుడు చెబుతూ ఉం డేదని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. భగవంతుడు సైతం మహిళలకు ప్రణమిల్లాల్సిందేనని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు వినియోగం రోజురోజుకీ పెరుగు తోందని, ప్రతి మహిళా వీటి కట్టడిలో కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు.



బీమా చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే గూడేం మహిపాల్‌రెడ్డి

నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం...

ప్రపంచవ్యాప్తంగా సంచలం సృష్టించిన సిగాచి పరి శ్రమ దుర్ఘటన అంశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చూపిం చిన ప్రతిభ ప్రతి ఒక్కరి ప్రశంసలు అందు కుందని, ఇటు ప్రభుత్వానికి అటు బాధితులకు మధ్య సమన్వ యం చేసుకుంటూ 15 రోజుల పాటు 18 గంటల చొప్పున పనిచేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలిచిందని ఎమ్మెల్యే జీఎంఆర్ కొనియాడారు. మృతుల కుటుంబాలతోపాటు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలిచిందని అభినంద నలు తెలిపారు. భవిష్యత్తులోనూ పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహ కారం అందించాలని కోరారు. కార్యక్రమంలో నియోజక వర్గ ప్రత్యేక అధికారి దేవుజ, డిఆర్డిఏ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, ఎంపీడీవోలు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ ఎంసి డిప్యూటీ కమిషనర్, ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా సమైక్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బాసర త్రిబుల్ ఐటికి ఎంపికైన చంద్రవర్ధన్‌గౌడ్



త్రిబుల్ ఐటీ రెండోవిడతలో ఎంపికైన విద్యార్థి చంద్రవర్ధన్‌గౌడ్

వెల్దుర్తి, జూలై 16, ప్రభాతవార్త:
బుధవారం బాసర త్రిబుల్ఐటి రెండోవిడతలో వెల్దుర్తిమండలానికి చెందిన హనుమాద్రి చంద్రవర్ధన్‌గౌడ్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎంఈఓ ఎంపికైనవిద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి, పాఠశాల హెచ్ఎం సాంబయ్య, తుపాకీ విద్యార్థిబృందం తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి మండలం డిప్యూటీ తహసీల్దార్‌గా టి.శ్రీనివాస్

వెల్దుర్తి. జూలై 16, ప్రభాతవార్త:
వెల్దుర్తి మండల డిప్యూటీ తహసీల్దారుగా టి.శ్రీనివాస్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. టి.శ్రీనివాస్ ఇప్పటివరకు తూప్రాన్‌మండల ఇన్చార్జ్ తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై వెల్దుర్తి డిప్యూటీ తహసీల్దార్‌గా వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు.

విద్యార్థులకు బహుమానం అందిస్తున్న హెచ్ఎం

విద్యార్థులకు బహుమానం అందిస్తున్న దృశ్యం

గుమ్మడిదల, జూలై 16, ప్రభాతవార్త:
ప్రాథమిక పాఠశాల బొంతపల్లి, ప్రధానోపాధ్యాయులు నాగటి అంజయ్య తన సొంతడబ్బులతో పాఠశాల విద్యార్థుల కొరకు టై, బెల్ట్‌లను గుమ్మడిదల మండల ఎంఈఓ రాంబాబు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులసంఖ్యను, హాజరుశాతాన్ని, క్రమశిక్షణ అలవాటు పెంచేదిశగా బహూకరిస్తున్నట్లు తెలియజేశారు. ఎంఈఓ రాంబాబు మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తూ, పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్న అంజయ్యను అభినందించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం వినోద్‌కుమార్, సునీత, అపర్ణ, శారద, బుజ్జిభాయ్, నిర్మల, కవిత, నిర్మల పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

మునిపల్లి, జూలై 16, ప్రభాతవార్త:
విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని సిపిఐ నాయకులు బుధవారం నాడు తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు చింతాగంగయ్య మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టాన్ని అమలుచేయడం లేదన్నారు. విద్యార్థుల నుండి సంవత్సరానికి పన్నెండువేల రూపాయలు మాత్రమే ఫీజు వసూలు చేయవలసి వుండగా అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. అక్రమఫీజులు, డొనేషన్లు అరికట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలో కనీస వసతులు కల్పించి అభివృద్ధి పరచాలన్నారు. శ్రీనివాస, నర్సిములు, మహాత్మ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి : తేలుకుంట

కంటోన్మెంట్,జూలై 16 ప్రభాతవార్త:
ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, రోడ్ల విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న ప్రజలకు న్యాయం చేయాలని,శాంతి యుతంగా నిరసన తెలిపితే అక్రమంగా అరెస్టు చేయడం ఎసరైంది కాదని రాజీవ్ రహదారి ప్రాపర్టీ ఓనర్ స్ జేఏసి చైర్మన్ తెలుకుంట సతీష్ గుప్త తెలిపారు. బుధవారం రోడ్ల విస్తరణలో ఇండ్లు కోల్పో తున్న బాధితులకు న్యాయం చేయాలని, 200 ఫీట్ల నుంచి 150 ఫీట్లకు రోడ్ల విస్తరణ కుదించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కార్కానలోని అంబ్కేర్ విగ్రహం వద్ద శాంతి యుతంగా మౌన ప్రదర్శన నిర్వహిస్తుండగా బాధితులను పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేసిన బషీర్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలుకుంట మాట్లాడుతూ రోడ్ల విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుండగా చీటికి మాటికి అరెస్టు చేయడం సరైం ది కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ బాధలను దృష్టిలో ఉంచుకొని రాజీవ్ రహదారి రోడ్లు విస్తరణను వంద ఫీట్లకు తగ్గించి ఆస్థి నష్టం జరిగినవారికి మార్కెట్ విలువల ప్రకారం భూములను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నిజాంపేట్, జూలై 16, ప్రభాతవార్త:
విద్యుత్‌సరఫరాకు అడ్డుగావస్తున్న చెట్లకొమ్మలను తొలగించే కార్యక్రమంలోభాగంగా నేడు పలుప్రాంతాలలో విద్యుత్‌సరఫరాలోఅంతరాయం ఏర్పడుతుందని ఆయా ప్రాంతాల విద్యుత్ అధికారులు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. 11కేవీ ఎస్ఎల్‌జి ఫీడర్‌లో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు బొల్లారం పారిశ్రామిక ప్రాంతం, ఎస్‌జెబి హిల్స్ రోడ్ అలాగే 11 కేవీ శ్రీ హోమ్స్ ఫీడర్‌లో మధ్యాహ్నం 02:00 నుండి సాయంత్రం 05:00 వరకు ఏఎస్ఆర్ బృందావన్ కాలనీ, శ్రీ హోమ్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ తెలిపారు. అలీప్ సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ డాక్టర్ కాలనీ కేబుల్ ఫీడర్‌లో ఉదయం 09:00నుండి మధ్యాహ్నం 12:00వరకు మునిసిపల్ కార్యాలయప్రాంతం, ప్రభుత్వపాఠశాలప్రాంతం, ఎస్బిఐబ్యాంక్‌ప్రాంతం, తిరుమలఫర్నిచర్‌ప్రాంతం, భవ్యాస్‌విల్లాస్ ప్రాంతాలు అలాగే 11కేవీ మధురనగర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 02:00నుండి సాయంత్రం 05:00వరకు డాక్టర్‌కాలనీ మొత్తంప్రాంతం, మోర్ సూపర్‌మార్కెట్ బ్యాక్‌ప్రాంతం, ప్రజ్ఞాస్కూల్‌ప్రాంతం, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంక్ వెనుకవైపుప్రాంతాలలో విద్యుత్ ఉండదని ప్రగతినగర్ ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు.

నీటి ఎద్దడి పరిష్కారానికి చొరవ చూపాలి : మహ్మద్‌రఫి

కుత్బుల్లాపూర్, జూలై 16 ప్రభాతవార్త
గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో నీటిఎద్దడితో ప్రజలు పడుతున్న ఇబ్బం దుల పరిష్కారానికి అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని చింతల్‌డివిజన్ రుడామెస్త్రినగర్ ఎలోని రేష్మగల్లిలో లోప్రెషర్‌తో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యను స్థానికులతో కలిసి హెచ్ఎండబ్ల్యుఎస్ చింతల్ డివిజన్ మేనేజర్ యూన్సికి వివరించారు. సమస్య తీవ్రతను గుర్తించేందుకు మంజీరా నీటిసరఫరా జరుగుతున్న సమయంలో తనిఖీచేసి పరిష్కారానికి తగుచర్యలు చేపడతామని ఆమె స్థానికులకు హామీఇచ్చారు.

క్రాప్ హాలిడేతో రైతులను ముంచుతున్న ప్రభుత్వం

-కాలువల మరమ్మత్తులతో కాలయాపన తగదు
-బిజెపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపిల డిమాండ్

సింగూరు ప్రాజెక్టును పరశీలిస్తున్న బిజెపి నాయకులు

చౌటకూరు, జూలై 16, ప్రభాతవార్త:
ఖరీఫ్ పంటల సాగుకు సింగూరు ప్రాజెక్టు నుంచి జలాలను విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చిన్నమైల్ గోదావరి అంజి రెడ్డి, జహీరాబాద్ మాజీ ఎంపి బిబి పాటిల్‌లు డిమాండ్‌చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినా సింగూర్‌నుంచి సాగునీటిని విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, ఉపాధ్యక్షులు వెంకటనరసింహారెడ్డి, అసెంబ్లీ ఇంచార్జి చంద్రశేఖర్‌లతో కలిసి సింగూరు ప్రాజెక్టును గోదావరి అంజి రెడ్డి, బిబి పాటిల్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం పని తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆరు గ్యారంటీల పేరుతో రైతులను దగాచేసిందని ఆరోపించారు. అధికారంలోకి వస్తే రైతుభరోసాపథకం కింద ఎకరానికి రూ.15వేలు ఇస్తామని చెప్పి రూ.12వేలు చెల్లించడం మోసంచేయడం కాదా అని ప్రశ్నించారు. వ్యవసాయానికి 24గంటలు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తామని ప్రగల్భాలు పలికారని, 15 గంటలుకూడా సక్రమంగా విద్యుత్‌ను సరఫరా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు 2లక్షల రూపాయలను మాఫీ చేస్తామని హామి చేసి 40శాతం మంది రైతులకు కూడా రుణ మాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కళ్యాణలక్ష్మి పథకంకింద లక్షరూపాయలతోపాటు తులం బంగారం అందచేస్తామని చెప్పి పేద మహిళలను నిండా ముంచారని ఆరోపించారు. ఎన్నికల్లో మాయ మాటలుచెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడం తథ్యమని, వచ్చేది బిజెపి ప్రభుత్వమే అన్నారు. రైతులసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం సబ్సిడీపై యూరియాను అందచేస్తున్నప్పటికీ మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టిస్తూ రైతులను ఎండలో నిలబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపి అభ్యర్థులను విజయ పథాన నిలిచేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని జిల్లాపార్టీ బాధ్యులకు సూచించారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి గడపలో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు అమ్మల నవీన్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పల్వట్ల జగదీశ్వర్, పోలీసు రమేష్, బస్వరాజ్‌పాటిల్, డాకూరు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

-రాష్ట్ర ఆదర్శ పాఠశాలల డైరెక్టర్ శ్రీనివాసచారి

విద్యార్థులతో మాట్లాడుతున్న శ్రీనివాసచారి

చిన్నశంకరంపేట, జూలై 16, ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలల్లో అన్నిసౌకర్యాలతో కూడిన నాణ్యమైనవిద్య అందుతుందని రాష్ట్ర ఆదర్శ పాఠశాలల డైరెక్టర్ శ్రీనివాసచారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను అసిస్టెంట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్‌తో కలిసి సందర్శించారు. ఇంటర్‌లో వివిధకోర్సుల్లో చేరిన విద్యార్థులతో మాట్లాడి వారుతీసుకున్న కోర్సుల వల్ల భవిష్యత్తులో జరిగే ప్రయోజనాలను వారికి వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు నాణ్యమైనవిద్య అందించాలని సూచించారు. ఇంటర్‌లో చేరని విద్యార్థులు ఈనెల 30వ తేదీలోగా కళాశాల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ప్రవీణ్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వాణిల ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న గృహనిర్మాణశాఖ పిడి

ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న గృహనిర్మాణశాఖ పిడి మాణిక్యం

వెల్దుర్తి. జూలై 16, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన మాసాయిపేటలో బుధవారం రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణ శాఖ పిడి మాణిక్యం ఇళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతగల ప్రతిఒక్కరికీ తప్పకుండా ఇందిరమ్మఇల్లు మంజూరు అవుతుందని,వారు ఇందిరమ్మఇళ్లను నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మగృహాలను నిర్మించడం జరుగుతుందన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త: వెంగళ్‌రావునగర్ డివిజన్‌లోని అంగన్‌వాడి కేంద్రాన్ని యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన అక్కడ పిల్లలకు అందుతున్న న్యూట్రీషియన్ ఫుడ్ గురించి వివరాలు ఆడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న పిల్లలకు తన సొంతడబ్బుతో స్టీల్‌ప్లేట్స్ తెప్పించి, బిస్కెట్లు, పండ్లు అందచేశారు. త్వరలోనే ఫ్యాన్లను కూడా తెప్పించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సంఘ సేవకులు మాచర్ల పీటర్‌పాల్, ఉపాధ్యాయిని ఎం.వేదవతి, కాంగ్రెస్ నాయకులు కుమారి, ఆల్బర్ట్ ఖురేషి, గురునాథరావు, భరత్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రామచందర్‌రావు పర్యటనను విజయవంతం చేద్దాం

-బిజెపిపార్టీ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్, తదితరులు

నర్సాపూర్, జూలై 16, ప్రభాతవార్త:
ఈనెల 18న బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు మెదక్ జిల్లాకి వస్తున్న సందర్భంగా ఈపర్యటనను విజయవంతంచేయాలని మెదక్‌జిల్లా బిజెపిపార్టీ అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని బిజెపికార్యాలయంలో బిజెపి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల 18 శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు మెదక్‌జిల్లా పర్యటన చేయడానికి వస్తున్నందున పట్టణంమీదుగా మెదక్‌వరకు గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఈమేరకు అన్ని మండలాల అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులతో కలిసి పర్యటన కార్యాచరణపై చర్చించడం జరిగింది. ఈమేరకు బిజెపి సీనియర్‌నాయకులు, బిజెపి మండల అధ్యక్ష, కార్యదర్శులు బూత్ అధ్యక్షులు శక్తికేంద్రం ఇంచార్జ్‌లు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, రాష్ట్రనాయకులు పెద్ద రమేష్‌గౌడ్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్, కౌన్సిలర్ సంఘసాని సురేష్, జిల్లా ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులు రాములు నాయక్, మండల అధ్యక్షులు నీలి నాగేష్, నీరుని చంద్రయ్య, పెద్దపులి రవి, దాసు, పట్టణ ప్రధానకార్యదర్శి సంఘసాని రాజు, బోర్‌వెల్ రాంరెడ్డి, ఆంజనేయులుగౌడ్, వెంకటేష్, జ్ఞానేశ్వర్, భానుష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డ్రాగన్ ఫ్రూట్‌లో పోషక విలువలు అనేకం

-డిఎస్‌పి సైదానాయక్

డ్రాగన్ ఫ్రూట్స్‌ను పంపిణీచేస్తున్న డిఎస్‌పి సైదానాయక్

జహీరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:
డ్రాగన్‌ఫ్రూట్‌లలో పోషకవిలువలు అధికమని, ఆరోగ్యానికి పండ్లు దోహదపడతాయని డిఎస్‌పి సైదానాయక్ పేర్కొన్నారు బుధవారం పట్టణంలోని దత్తగిరి కాలనీరోడ్డులో రంజోల్‌కుచెందిన రైతు రమేష్‌రెడ్డి ఏర్పాటుచేసిన డ్రాగన్ ఫ్రూట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా డిఎస్‌పి పాల్గొని ప్రసంగించారు. పండ్లలో దాగి ఉన్న పోషకాలపై ప్రజలకు అంతగా అవగాహనలేదని, పండ్లలో అనేక పోషకవిలువలు దాగి ఉన్నాయని గుర్తుచేశారు. రైతు రమేష్‌రెడ్డి మాట్లాడుతూ డ్రాగన్‌ఫ్రూట్‌పై ప్రజ లకు అవగాహన కల్పించేందుకు సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు వివరించారు. జహీరాబాద్ ప్రాంతంలో అనేక మంది రైతులు డ్రాగన్‌ఫ్రూట్‌లను పండిస్తున్నారని, ప్రజలు పండ్లను విని యోగించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎజిపి దత్తు రెడ్డి, బిజెపి నాయకులు గొల్ల భాస్కర్, నౌబాద్ జగన్, సుధీర్ బండారి, శ్రీనివాస్‌గుప్తా, నరేష్‌పాటిల్ తదితరులు పాల్గొనగా డిఎస్‌పి సైదానాయక్ ప్రజలకు డ్రాగన్‌ఫ్రూట్‌లను ఉచితంగా అందచేశారు.

అధికారులు మారినా... సమస్యలు తీరలేదు...

-తీవ్ర ఇబ్బందుల్లో గ్రామస్థులు
-వర్షాకాలం వచ్చిందంటే అంధకారంలోనే గ్రామం

జిల్లా సూపరింటెండెంట్ నారాయణకు వినతిపత్రం అందిస్తున్న తండావాసులు

చిన్నశంకరంపేట, జూలై 16, ప్రభాతవార్త:
అధికారులు మారుతున్నారు.. కాని గ్రామంలోని సమస్యను ఎంతమంది అధికారులకు విన్నవించుకున్నా వారి తీరు మారటంలేదు. దీంతో వర్షాకాలం వచ్చిందంటే ఆగిరిజనగ్రామం మొత్తం చీకట్లోకి వెళ్లిపోతుంది. వివరాల్లోకి వెళితే... చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ తండాకు రామాయంపేట మండలం ఝాన్సిలింగాపూర్‌లోని విద్యుత్ ఉపకేంద్రం నుండి విద్యుత్తు సరఫరా అవుతుంది. అయితే చిన్నపాటి వర్షం కురిసిందంటే చాలు విద్యుత్తు అధికారులు విద్యుత్తుసరఫరా తీసివేస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇదేసమస్య ఎదురవుతుందని వారు వాపోతున్నారు. తండాకు దగ్గర్లో ఉన్న శాలిపేట సబ్‌స్టేషన్ నుండి విద్యుత్తుసరఫరా ఇవ్వాలని ఎన్నిసార్లు విద్యుత్తు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునేవారు లేరన్నారు. గత సంవత్సరం విద్యుత్తుశాఖ ఎఈ సతీష్‌బాబుకు వినతిపత్రం అందించినా పట్టించుకోవడం లేదని తండావాసులు తెలిపారు. కొన్ని నెలల క్రితం ఎఈ బదిలీపై వెళ్లిపోయారు. కొత్త ఎఈగా దినకర్ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వాలు మారుతున్నా, ప్రతిసారి అధికారులు మారుతున్నారు కానీ, తండా సమస్య మాత్రం తీరడం లేదని వాపోతున్నారు. కొత్త అధికారి అయినా సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

జిల్లా సూపరిండెంట్‌కు మరోసారి వినతి...
తండాలో వర్షం కురిసిన ప్రతిసారి విద్యుత్తు సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, తండాకు సరఫరా అయ్యే విద్యుత్తును శాలిపేట విద్యుత్తు ఉపకేంద్రంకు అనుసంధానం చేయాలని, ఖాజాపూర్ తండావాసులు బుధవారం మెదక్‌లో జిల్లా సూపరింటెండెంట్ నారాయణనాయక్‌కు వినతి పత్రం అందించారు. ఇటీవల బదిలీపై వచ్చానని తప్పకుండా తండాకు విద్యుత్తుశాఖ అధికారులను పంపించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సానీక్ష ఫౌండేషన్ చైర్మన్ శివనాయక్, సూర్య, ప్రకాష్ తండావాసులు పాల్గొన్నారు.

దోమ కాటుకు గురికాకుండా అప్రమత్తంగా ఉండండి

కెపిహెచ్బి కాలనీ, జూలై 16, ప్రభాతవార్త
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు దోమలబెడద ఎక్కువగా ఉందని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కొరకు ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్‌ను చెరువులో వదిలారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల నివారణకు ఆయిల్ బాల్స్‌ను చెరువులో వేయడం వల్ల లార్వ దశలోనే దోమలు మృతిచెంది, వ్యాప్తి జరగకుండా నియంత్రించవచ్చని అన్నారు. ప్రజలు కూడా తమవంతు బాధ్యత వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వారానికి ఒకసారైనా తనిఖీ చేసుకుని మీ ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మీ ఇంటిదగ్గరికి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించాలని అన్నారు. చెత్తను కూడా వీధుల్లోనూ, కాలువల్లోను వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. ప్రగతి నగర్ నుండి వస్తున్న డ్రైనేజీ నీరును ఎల్లమ్మ చెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా పైప్‌లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్ ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బి.కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్ జూలై16,ప్రభాతవార్త : ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డిని బిసి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూరిత్త గౌడ్,ఎంబిసి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాహెబ్ కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాలలో బి.కేటగిరి సీట్లు అక్రమంగా అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల మాదిరిగా బిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు రియింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని తక్షణమే బిసి విద్యార్థులకు ఇంజనీరింగ్ కౌన్సిలింగ్‌లో పది వేల ర్యాంకు నిబంధనల ఎత్తివేయాలని సూచించారు.బి కేటగిరి సీట్లను కూడా ప్రభుత్వమే కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్‌కు వినతి

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ని అనంతల రామ్మూర్తి గౌడ్ కలిసి 2025 విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లాగా వెలిసిన ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలలు తక్షణమే ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని డిఐఈఓ కి ఆదేశాలు జారీ చేయాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షులు మంగ్య నాయక్ పాల్గొన్నారు.

బోనాల పండుగకు గ్రామ పెద్దల చర్చలు

నిజాంపేట్, జూలై 16, ప్రభాతవార్త
నిజాంపేట్ గ్రామంలోని ఆదివారం రోజున బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుటకు బుధవారం నిజాంపేట్ గ్రామ పెద్దలు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు కలిసి పండుగను గూర్చి చర్చలు జరిపారు. ఈకార్యక్రమంలో కొలన్ లీడర్ నరసింహారెడ్డి, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కొలన్ గోపాల్‌రెడ్డి, సాయి యాదవ్, రాజమోహన్‌రెడ్డి, తలారి వీరేష్, నాగేష్, మేకల బాలకృష్ణ, క్రాంతి, యాదయ్య, జీతయ్య, వెంకటేష్, కైలాష్, నరసింహ, దుర్గయ్య, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రేపు దర్బార్ మైసమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

మేహిదీపట్నం, జులై 16, ప్రభాతవార్త :
ఆషాఢమాస బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని కార్వాన్ దర్బార్ మైసమ్మ అమ్మవారికి శుక్రవారం పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుందని మాజీ ఎస్సీ సెల్ చైర్మన్, జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఐందాల కృష్ణ తెలిపారు. గుడిమల్కాపూర్ డివిజన్ లోని నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఆషాడమాస బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఏడు మాదిరిగానే ఈసంవత్సరం కూడా కేసరి హనుమాన్ దేవాలయం నుండి శోభయాత్రగా బయలుదేరి కార్వాన్ దర్బార్ మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టు వస్త్రాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఆయన వెంట స్థానిక నేతలు విజయ్ ముదిరాజ్‌లు ఉన్నారు.

సూరారం కాలనీ సంక్షేమానికి అహర్నిశలు కృషి : సురేష్ రెడ్డి

జీడిమెట్ల, జూలై 16, ప్రభాతవార్త
సూరారం కాలనీలోని రాజీవ్ గృహకల్పలో కనీస మౌలిక సదుపా యాల కల్పనకు కృషి చేసి సుభాష్ నగర్ డివిజన్‌ని ఆదర్శంగా తీర్చిది ద్దామని డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో 10లక్షలతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ నిరుపేదలు



కేంద్ర మంత్రిని కలిసిన బిజెపి నాయకులు

కేంద్ర సహాయ మంత్రిని కలిసిన బిజెపి శ్రేణులు

హుస్నాబాద్ టౌన్, జూలై 16, ప్రభాతవార్త : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్‌ను బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు పార్టీ శ్రేణులతో పాటు హుస్నాబాద్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులతో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారి దేవాలయానికి ప్రహరీ గోడ నిర్మించడంతోపాటు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు వివరించారు. బండి సంజయ్‌ని కలిసినవారిలో వెంకటేశ్వరస్వామి దేవాలయ చైర్మెన్ వరియోగుల మురళి, ప్రధాన కార్యదర్శి అనంతస్వామి, కోశాధికారి శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్ రూరల్, జూలై 16, ప్రభాతవార్త : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ముందుకుసాగాలని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కోహెడ మండల నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో విఫలమైందని వాటిని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ బిఆర్ఎస్ హయాంలో ప్రజల సంక్షేమం కోసం ప్రారంభించిన పథకాలను గురించి ప్రతీ ఊర్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోహెడ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

కప్పతల్లి ఆడుతున్న గ్రామస్థులు

హుస్నాబాద్ రూరల్, జూలై 16, ప్రభాతవార్త : మండలంలోని కూచనపల్లి గ్రామంలో వర్షాలు పడాలని కోరుకుంటూ గ్రామస్థులు కప్పతల్లి ఆటలు ఆడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు, పురుషులు అని తేడా లేకుండా కప్పను రోలుకు కట్టుకుని ఊరేగింపుగా వెళ్లి నీళ్లు చల్లుకుంటూ వర్షాలు కురవాలని భగవంతులను వేడుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, గ్రామ అధ్యక్షులు రాజు, నాయకులు వెన్న రాజు, పోలు సంపత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పెద్దమ్మ గుడి నిర్మాణానికి రూ. 47 లక్షలు మంజూరు

మంత్రులకు కృతజ్ఞతలు చెబుతున్న గ్రామస్థులు

అక్కన్నపేట, జూలై 16, ప్రభాతవార్త : మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో పోచమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి రూ. 47 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. బుధవారం ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖలకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జేరిపోతుల అంజన్న, గ్రామ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సారయ్య, ముదిరాజ్ సంఘం సభ్యులు స్వామి, కుమార్, కనుకయ్య ఉన్నారు.

నానో యూరియా, డిఏపి వాడకంపై రైతులకు అవగాహన

జగదేవ్‌పూర్, జూలై 16 (ప్రభాతవార్త): గుళికల రూపంలో ఉండే యూరియా, డిఏపిలకంటే నానో టెక్నాలజీతో తయారైన ద్రవరూప ఎరువులతో రైతులకు మేలు జరుగుతుందని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయాధికారి వసంతరావు అన్నారు. బుధవారం జగదేవ్‌పూర్, అలిరాజపేట గ్రామాల రైతులకు నానో యూరియా, డిఏపి వల్ల కలిగే ప్రయోజనాలపై ఇఫ్కో కంపెనీ ప్రతినిధులతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో వసంతరావు మాట్లాడుతూ ఎక్కువ ఎరువులు వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందని అపోహతో రైతులు మోతాదుకు మించి ఎరువులను వాడుతూ అధికంగా పెట్టుబడి పెడుతూ పెట్టుబడి భారం పెంచుకుంటున్నారని అన్నారు. అలాకాకుండా నానో టెక్నాలజీతో తయారుచేసిన ద్రవరూప యూరియా, డిఏపిలను వాడడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని పొందవచ్చని అన్నారు. డిఏపిని మోతాదుకు మించి వేయడం వల్ల మొక్క తీసుకోకపోగా మిగిలిన ఎరువు భూమిలో పేరుకుపోయి నేలలో ఆమ్లత్వం పెరగటం వల్ల పంట దిగుబడిపై ప్రభావం పడుతుందన్నారు. నానో ఎరువులను పంటలపై పిచికారి చేసుకోవడం వల్ల వివిధ దశల్లో అవసరమైన పోషకాలను నేరుగా ఆకుల ద్వారా అందించి అధిక దిగుబడి పొందవచ్చు అని సూచించారు. యూరియా అతిగా వాడటం వల్ల నేల నిస్సారంగా మారడంతోపాటు మొక్కకు కావాల్సిన పోషకాలు సమతుల్యత దెబ్బతింటుందన్నారు. యూరియా అధిక వాడకంతో మొక్కల్లో శాఖీయ ఉత్పత్తి పెరిగి చీడపీడలు అధికంగా ఆశించి పంటలను నష్టపరుస్తాయని అన్నారు. సమావేశం ముగిసిన తర్వాత నానో యూరియాను పత్తిలో స్ప్రే చేసి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో కంపెనీ ప్రతినిధి ఈశ్వర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారులు ఖలీల్, సాయిప్రసన్న, ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఓ వసంతరావు

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

పటాన్‌చెరు, జూలై 16, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారు విద్యార్థులకు ప్రాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం పటాన్ చెరు లోని గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టోరూమ్ షోరూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్య ద్వారా ఆంగ్ల భాషపై విద్యార్థులకు పట్టువచ్చేలా చర్యలు తీసుకున్నది అన్నారు. ప్రాథమిక దశ నుండి ఆంగ్ల విద్యను బోధించడం ద్వారా కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంను తనిఖీ చేస్తున్న కలెక్టర్

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల లోవిద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలి

సిద్దిపేట సిపి డా. అనురాధ

సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి/కోహెడ, జూలై 16, ప్రభాతవార్త : ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సీపీ డాక్టర్ అనురాధ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని త్రీటౌన్ పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డు, రైటర్ రూమ్ పరిశీలించి పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం అమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని.. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌తో పాటు ఇసుక,జూదంపై ప్రత్యేక నిఘా పెంచాలన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పోలీసుస్టేషన్ రికార్డు,సిసిటిఎన్ఎస్ డాటా అప్‌డేట్ ఉన్నందన

సిద్దిపేటలోని త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీపీ డా॥అనురాధ

అధికారులను, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో సీఐ విద్యాసాగర్, ఎస్‌బి,సిసిఆర్బి, రిజర్వ్ సిఐలు కిరణ్, శ్రీధర్‌గౌడ్, రామకృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కోహెడలో...

కోహెడలోని పోలీసు స్టేషన్‌ను సిద్దిపేట సీపీ డాక్టర్ అనురాధ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రిసెప్షన్‌లో ఏ విధంగా దరఖాస్తులు నమోదు చేస్తున్నారు..ఏ విధంగా డిస్పోజల్ చేస్తున్నారని తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను,సీజ్ చేసిన వాహనాలు, రిసెప్షన్ రికార్డు, రైటర్ రూంను పరిశీలించారు. ఆమె వెంట ఎఆర్ అడిషనల్ డిసిపి సుభాష్‌చంద్రబోస్, హుస్నాబాద్ ఎసిపి సదానందం, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఆంక్షలు సరికాదు

ఎంపి రఘునందన్‌రావు

గజ్వేల్, జూలై 16 (ప్రభాతవార్త): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లపై ఆంక్షలు పెడుతూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయడం మంచిదికాదని మెదక్ ఎంపి రఘునందన్‌రావు విమర్శించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరిన వారికి ఎంపి రఘునందన్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60గజాలలో మాత్రమే ఇల్లు ఉండాలని, పైన ఇంకో ఇల్లు ఉండకూడదన్న కాంగ్రెస్ పార్టీ విధానాన్ని తప్పుబట్టారు. కేంద్రంలో నరేంద్రమోడి ఇందిరమ్మ ఇండ్ల కోసం నిధులు మంజూరు చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గజ్వేల్‌కు రైల్వే స్టేషన్ నిర్మాణానికి ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదని, బిజెపి ప్రభుత్వమే మొత్తం నిధులను సమకూర్చి రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసిందన్నారు. సిద్దిపేట, గజ్వేల్ పట్టణాల్లో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మార్పును కోరిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే



బిజెపిలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎంపి రఘునందన్‌రావు

మార్పు కోసం ఎదిరిచూస్తున్నారన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు అన్ని గ్రామాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని, అందుకోసం బిజెపి కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళాలన్నారు. రాష్ట్ర ప్రజలంతా బిజెపివైపే ఉన్నారని, బిజెపి బలోపేతం కోసం అందరు కృషి చేయాలన్నారు. బిజెపిలో చేరిన వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఎల్లు రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, ఏర్పుల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగం సత్తయ్య, మాజీ సర్పంచ్ నత్తి మల్లేశం, సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, సంపత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటేష్ గౌడ్, వడ్డేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నిజాంపేట్, జూలై 14, ప్రభాతవార్త: నిజాంపేట మండలం నాగదరగ్రామం ఎర్రకుంటతండాకు చెందిన కేతా వత్ గమినిభాయి, భర్త అమ్మనాయక్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ దవాఖానకు చికిత్స నిమిత్తం వెళ్ళగా వారికి ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు అవుతాయని తెలుసుకుని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,50,000 మంజూరు చేయించి మంజూరు పత్రాన్ని నారాయణఖేడ్‌లో వారి కుటుంబ సభ్యులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డితోపాటుగా నారాయణఖేడ్ నియోజకవర్గ కూర్మ సంఘం అధ్యక్షుడు ప్రభుయాదవ్, నియోజకవర్గ కూర్మసంఘం ఉపాధ్యక్షులు గొండ, నారాయణఖేడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నగేష్, పట్టణ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పరశురామ్, కౌన్సిలర్ విఠల్, మానూర్ మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు విఠల్‌రావు, నాగలగిద్ద మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు పండరి, నాయకులు లాయక్ మచ్చేందర్, తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి త్రిశ ఆర్థిక సహాయం

చౌటకూరు, జూలై 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోడూర్ గ్రామానికి చెందిన నిరుపేద బీచం లక్ష్మీ అనారోగ్యంతో మృతిచెందినట్లు కాంగ్రెస్ నాయకులు ఆత్కూరి రవీందర్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా తనయ త్రిశ దామోదర్ దృష్టికి తీసుకుపోగా, చలించిన త్రిశ దామోదర్ మృతు రాలి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని నాయకుడికి డబ్బులు పంపించగా నాయకుడు లక్ష్మీ నివాసానికి చేరుకుని మృతురాలిభర్త బీచం మల్లేశంకు అందచేశారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులూ ఆత్కూరి రమేష్, నవీన్, పాపయ్య, మొగులయ్య శివకోటి తదితరులు పాల్గొన్నారు.

కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు.. పొంచి ఉన్న ప్రమాదాలు

పట్టించుకోని విద్యుత్ అధికారులు

టేక్మాల్, జూలై 15, ప్రభాతవార్త విద్యుత్ శాఖ అధికారుల నిరక్ష్యం అంతా ఇంతా కాదు.. ప్రాణాలు పోతేగాని పట్టించుకోం అంటూ వాళ్ల నిరక్ష్యాన్ని చూపుతున్న వైనం కళ్లకు కట్టినట్టు కనబడుతోంది. కంచెలేని ట్రాన్‌ఫార్మర్లు, శిధిలమైన స్తంభాలు నేలకు ఒరిగేందుకు సిద్ధం ఉన్న విద్యుత్ స్తంభాలతో కూడిన వైర్లు ఇలా ఎన్ని ఉన్నా చూసి చూడనట్టు వదిలేస్తున్నారు. శనివారం రాత్రి బొడ్మట్‌పల్లి శివారులో ముద్దపురం నాగప్పకు చెందిన ఓ గేదే కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మృత్యువాత పడింది. దీంతో లక్ష రూపాయాల నష్టం వాటినట్లు ఆ రైతు చెప్పాడు. ఇలాంటివి మండలంలో చాలనే ఉన్నాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలవుతూ మూగజీవాలు సైతం మృత్యుగోషబడుతున్న సంఘటనలు ఉన్నాయి. టేక్మాల్ మండలంలో హసన్‌మహ్మద్‌పల్లి చెరువుకట్ట ఉన్న ట్రాన్స్‌పార్మర్లు, కట్ట కింద ఉన్న స్తంబం శిథిలమై ఉంది. టేక్మాల్ శివారులో మరొకటి కంచె లేకుండా ఉంది. మెరున్‌కుంటలో పాఠశాల సమీపంలో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అక్కడ ప్రతి నిత్యం విద్యార్థులు, తండావాసులు నడుస్తుంటారు.



మెరుగున్‌కుంట పాఠశాల వద్ద కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

ఈ కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదం పొంచి ఉంది. ప్రధాన రహదారులు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన పలు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కంచె ఏర్పాటు చేయడం మరిచారు. దీంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. జన సంచారం, వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉన్న రోడ్ల పక్కన ఉన్న కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లకు వాహనాలు అదుపు తప్పి తగిలితే పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉంది.

దీనిపై సంబంధిత అధికారులు తక్షణం స్పందించి ఎలాంటి ప్రమా దాలు చోటుచేసుకోకముందే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కంచెలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతు న్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రమాదా లను గుర్తించి శిధిలమైన స్తంభాలను ట్రాన్స్‌ఫార్మర్ల కు కంచెలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టా లని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కొడకండ్ల కెనాల్‌వద్ద నిరసన తెలుపున్న బిఆర్ఎస్ నాయకులు, రైతులు

మల్లన్నసాగర్ నుంచి నీటిని విడుదల చేయాలి

-కొడకండ్ల కెనాల్ వద్ద రైతులతో కలిసి నిరసన

-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జులై 16 (ప్రభాతవార్త): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో సస్యశ్యామలంగా మారిందని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలంలోని కొడకండ్ల కెనాల్ వద్ద మల్లన్నసాగర్ నుండి కొండపోచమ్మ సాగర్‌లోకి, కూడవెల్లి వాగులోకి, హల్దీ వాగులోకి, సంగారెడ్డి, రామాయంపేట, కామారెడ్డి, జగదేవ్‌పూర్ కెనాల్‌లలోకి నీటిని విడుదల చేయాలని గజ్వేల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు పడకున్నా, కరువు వచ్చినా సరే రైతులు దుక్కులు దున్నుకోవాలన్నా వర్షాల కోసం వేచిచూడాల్సిన పరిస్థితి ఉండేదని, కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయకసాగర్ ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగునీరును పుష్కలంగా అందించారన్నారు. నేడు రైతులు నార్లు పోసుకొని వర్షాల కోసం చూస్తూ అల్లాడుతున్నా, పొలాలు ఎండుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. గోదావరి పరవళ్లు పెడుతున్నా, లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో వృధాగా పోతున్నా కన్నెపల్లి దగ్గర పంపులను విడుదల చేయకపోవడంతో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లు నింపకుండా రైతుల జీవితాలతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతుందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుపై కక్షతో, బిఆర్ఎస్‌పై అక్కసుతో రైతుల నోట్లో మట్టి కొడుతూ రైతులను ఆగం చేస్తున్నారన్నారు. కొండపోచమ్మ సాగర్ నుండి వర్గల్ కెనాల్ నుండి హల్దీ వాగులోకి, రామాయంపేట కెనాల్ సాగునీరును వదిలితే ఎస్ఆర్ఎస్‌పి వరకు ఎకరాలకు సాగునీరు అందించవచ్చన్నారు. వెంటనే మల్లన్నసాగర్ నుండి కాలువలకు నీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో జిల్లా నుండి రైతులను తరలించి పెద్దఎత్తున నిరసన చేస్తామని హెచ్చరించారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ నుండి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించకుండా దొంగల్లాగా నల్లగొండ జిల్లాకు గోదావరి జలాలు తరలించి ఇక్కడి ప్రాంత వాసుల పంటలను ఎండబెడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, సీనియర్ నాయకులు పండరి రవీందర్‌రావు, భాస్కర్, మాజీ జెడ్‌పిటిసి బొల్లారం ఎల్లయ్య, మాజీ ఎంపిటిసి గొడుగు స్వామి, మాజీ సర్పంలు శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, బాల్‌చంద్రం, మద్ది రాజిరెడ్డి, అబ్దుల్, పాల రమేష్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

సిద్దిపేట అర్బన్, జూలై 16, ప్రభాతవార్త : అనారోగ్యంతో బాధనడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం పేదల వరం అని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)తో కలిసి నియోజకవర్గంలోని 80 మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలీం, యాదగిరి, ఎల్లం యాదవ్, పూజల గోపికృష్ణ, మహేందర్, సతీష్, అంజయ్య, గయాజుద్దీన్, శంకర్, బిక్షపతి, మహేందర్, అంజిరెడ్డి, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం...

పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్‌కే దక్కుతుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వమే ఉచితంగా ఇసుకను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

టాటా ఏసి యూనియన్ మండల అధ్యక్షుడిగా శరత్

కోహెడ, జూలై 16, ప్రభాతవార్త : టాటా ఎసి యూనియన్ మండల అధ్యక్షుడిగా మెట్టుబండ గ్రామానికి చెందిన దానవేని శరత్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికకాగా సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా కూరెళ్ల గ్రామానికి చెందిన గడ్డల రమేష్‌లను సంఘం సభ్యులు బుధవారం రోజున ఎన్నుకున్నారు. ఈనేపథ్యంలో గౌరవ అధ్యక్షులుగా తేలు యాదగిరి, ఉపాధ్యక్షులుగా తోట వెంకన్న, లెంకల రమేష్‌లతో పాటు సభ్యులుగా శ్రీకాంత్, కలకుంట్ల సంపత్, అన్నబోయిన సాయి, సకినాల మల్లేశం, అంజిరెడ్డి, అభిలాష్‌లతో పాటు తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

గ్రామ పంచాయతీకి వైకుంఠ రథం అందజేత

మిరుదొడ్డి, జూలై 16, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రజల సౌకర్యార్థం దాతల సహకారంతో వైకుంఠ రథాన్ని బుధవారం గ్రామ పంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మద్దెల రాజు, శివలింగం యాదగిరి, భూపతి మాట్లాడుతూ మిరుదొడ్డిలో ఎవరైనా చనిపోతే వైకుంఠ రథం కోసం దుబ్బాక మున్సిపాలిటీ వారిని అశ్రయించాల్సి వస్తోందన్నారు. వైకుంఠ రథం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దాతల సహకారంతో వైకుంఠ రథాన్ని గ్రామ పంచాయతీకి అందజేయడం జరిగిందన్నారు. వైకుంఠ రథం అందుబాటులోకి తీసుకరావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మద్దెల రాజు మిత్ర బృందాన్ని అభినందించారు.

విద్యాధరి క్షేత్రంలో దిలీప్‌రెడ్డి ప్రత్యేక పూజలు



సరస్వతి అమ్మవారిని దర్శించుకుంటున్న దిలీప్‌రెడ్డి

వర్గల్, జులై 16 (ప్రభాతవార్త): ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో సరస్వతి అమ్మవారిని బుధవారం సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ దిలీప్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో ఘన

దోసపల్లిలో ఆషాఢమాస బోనాల ఉత్సవం

బోనాల ఉత్సవాలకు ముస్తాబైన గ్రామ దేవతల ఆలయాలు

మనూర్, జూలై 16, ప్రభాతవార్త:
మండల పరిధిలోని దోసపల్లిలో ఈనెల 17వ తేదీన ఆషాఢమాస బోనాలను నిర్వహించేందుకు గ్రామంలోని గ్రామదేవతల ఆలయాలను ముస్తాబుచేశారు. ఆషాఢమాస బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఉత్సవ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిలతోపాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నారన్నారు. బోనాల ఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని పునీతులు కావాలన్నారు. ఉత్సవాలకుచేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

వర్షాల కోసం కేతకి ఆలయంలో భజనలు

వర్షాలకోసం ఆలయంలో భజనలు చేస్తున్న నారాయణపేట రైతులు

ఝరాసంగం, జూలై 16, ప్రభాతవార్త:
వర్షాలు లేక ఖరీఫ్ పంటల మొలకలు మొలకెత్తడం లేదని, మొలకెత్తిన మొలకలు ఎండిపోతున్నాయని నారాయణపేట రైతులు ఆవేదన చెందుతూ మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మండపంలో గ్రామ భజనమండలి రైతులు సంగమేశ్వరుడిని కీర్తిస్తూ భజనలుచేశారు. సకాలంలో వర్షాలుకురిసేలా చేయాలని, పంటలు సమృద్ధిగా పండేలాచేయాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా కరుణించాలని స్వామివారిని వేడుకున్నారు.

ఎంపిడిఓ మల్సూర్‌నాయక్ బదిలీ

సిర్గాపూర్, జూలై 16, ప్రభాతవార్త:
మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించిన మల్సూర్ నాయక్‌ను సూర్యాపేట జిల్లాకు బదిలీచేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మల్సూర్‌నాయక్ స్థానంలో నాగల్‌గిద్ద మండలం ఎంపిడిఓ మహేష్‌కు సిర్గాపూర్ మండల అదనపు బాధ్యతలు అప్పగించారు. బదిలీపై వెళుతున్న ఎంపిడిఓ మల్సూర్‌నాయక్‌ను మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి బుధవారం వీడ్కోలు పలికారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం

సిర్గాపూర్, జూలై 16, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన సిర్గాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సకలంలో ఇళ్లను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మించుకోవాలని లబ్దిదారులకు కార్యదర్శి సూచించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు సుమన్‌బాయ శివాజీరావు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు కృష్ణ, గ్రామస్థులు మహేష్‌కుమార్, దిలీప్‌పాటిల్, తేజ రావు, అలీం తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఎఓ

నాగల్‌గిద్ద, జూలై 16, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని తుల్జాభవాని ఫర్టిలైజర్ దుకాణాన్ని బుధవారం మండలవ్యవసాయాధికారి ప్రవీణ్‌చారి తనిఖీ నిర్వహించారు. దుకాణంలోని రికార్డులను (లైసెన్సు, బిల్ పుస్తకాలు తదితర) పరిశీలించి డీలర్‌కు పలు సూచనలుచేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అమ్మాలన్నారు. ఎరువులు, విత్తనాలు కొన్న రైతులకు విధిగా రశీదులు అందచేయాలని ఆదేశించారు. రైతులు రశీదులను పంట చేతికి వచ్చేవరకు అందుబాటులో పెట్టుకోవాలని మండలరైతులకు ఏఓ ప్రవీణ్ చారి సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నమూనా పరిశీలన

ఇందిరమ్మ ఇళ్ల నమూనాలను పరిశీలిస్తున్న ఎఈ సత్యనారాయణ

నాగల్‌గిద్ద, జూలై 16, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కారముంగి గ్రామంలో నిర్మిస్తున్న 26 ఇందిరమ్మ ఇళ్ల నమూనాలను గృహనిర్మాణశాఖ ఎఈ సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎఈ సత్యనారాయణ మాట్లాడుతూ గృహాలను నాణ్యతతోపాటు నిర్దేశించిన నమూనాలో నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఈసందర్భంగా ఇళ్లను నిర్మిస్తున్న మేస్త్రీలకు ఎఈ పలు సూచనలుచేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ అనిత గుండేరావు పాటిల్, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, బిరదర్ సంజీవ్‌కుమార్, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

లింగమయ్య సత్రంలో ఉచిత వైద్య శిబిరం

పరీక్షలు చేయించుకుంటున్న హన్మంతరావుపాటిల్

ఝరాసంగం, జూలై 16, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన ఝరాసంగంలోని లింగమయ్య సత్రంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి చేరుకున్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మతరావుపాటిల్, శ్రీకేతకిసంగమేశ్వర ఆలయకమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, ఆలయ ధర్మకర్తలు మల్లికార్జునస్వామి, దత్తు ఇస్రావులు, శకగిల్ హూలిస్టిక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బోనాలను ఘనంగా నిర్వహించాలి

-ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేయాలి
-థీమ్ పార్క్‌లో పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప

ఆలయాల పరిసరాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, జూలై 16, ప్రభాతవార్త:
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలోని థీమ్ పార్క్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ పరిశీలించారు. పార్క్‌లో కొనసాగుతున్న అభివృద్ధిపనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌లకు ఫోన్‌లో సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మాధవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రామ్‌రెడ్డి, వెంకటేష్, చక్రవర్తి, రమేష్‌బాబు, నర్సింహా పాల్గొన్నారు.
ఈనెల 20వ తేదీన రామచంద్రాపురం డివి జన్ పరిధిలోని మయూరినగర్, మల్లికార్జుననగర్, రామచంద్రారెడ్డినగర్, కనుకుంటా, సాయినగర్ కాలనీల్లోని ఆలయాలను బుధవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ సందర్శించారు. బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేయాలని, ఆలయ పరిసరాల్లో లైటింగ్ ఏర్పాటుచేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని కార్పొరేటర్ పుష్పనగేష్ సంబంధిత అధికారులకు, బాధ్యులకు సూచించారు. డివిజన్ పరిధిలోని ప్రతి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మాధవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రామ్‌రెడ్డి, వెంకటేష్, చక్రవర్తి, రమేష్‌బాబు, నర్సింహా పాల్గొన్నారు.

రేపటినుంచి పంటల సాగుకు సింగూరు జలాలు

చౌటకూరు, జూలై 16, ప్రభాతవార్త:
వర్షాకాలంలో పంటల సాగుకు ఈనెల 17వ తేదీ నుంచి ఉదయం 8 గంటలకు సింగూరుజలాలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా ఎడమకాలువ ద్వారా నీటిసరఫరాను ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మల్లన్నగారి దుర్గారెడ్డి అన్నారు. కార్యక్రమానికి ఉమ్మడిపుల్‌కల్ మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దుర్గారెడ్డి సూచించారు.

గొల్లకేరి స్థలం పద్మశాలి సంఘానిదే

సిఐకి ఫిర్యాదు చేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

సదాశివపేట, జూలై 16, ప్రభాతవార్త:
సదాశివపేట పట్టణంలోని గొల్లకేరిలో గల పద్మశాలి భవనం తమదేనని చింతా గోపాల్, మధునాల నర్సింలు, చింతా ఆనంద్‌లు చేస్తున్న వాదనలో నిజంలేదని సదాశివపేట పట్టణ పద్మశాలిసంఘం అధ్యక్షులు విశ్వనాథం అన్నారు. గతంలో పద్మశాలీలకు నాలుగు కులదైవాలు ఉండేవని అన్ని కుల దైవాల పెద్దమనుషులు కలిసి పద్మశాలి కులము అభివృద్ధి కోసం గొల్లకేరిలో స్థలము ఖరీదుచేసి పద్మశాలి యువజనసంఘం పేరుపై రిజిస్టర్ చేశారన్నారు. డాక్యుమెంట్ నెంబర్ 131/ 1982. ఈస్థలాన్ని మునిసిపాలిటీలో పద్మశాలి యువజనసంఘంపై ముటేషన్ చేయబడిందన్నారు. ఈస్థలము పట్టణపద్మశాలీల అందరికీ చెందినది. కాని ఈస్థలంమాదేనని చింతా గోపాల్ మధునాల నర్సింలు, చింతా ఆనంద్‌లు అంటున్నారన్నారు. ఇదేమిటని తాము ప్రశ్నిస్తే ఎక్కడికైనా వెళ్లండి ఎవరితోనైనా చెప్పుకోండి అని మాపై మూర్ఖంగా వాదిస్తున్నారన్నారు. కావున తమరు కల్పించుకొని మాకు వారి నుండి రక్షణకల్పించి సమస్యకు న్యాయం చేయగలరని సదాశివపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు విశ్వనాథం, కోశాధికారి గుండు బిక్షపతి, ప్రధానకార్యదర్శి నక్క పప్పీ, మునిపల్లి రామకృష్ణ, గుండు రవి, పట్నం సురేష్ గున్నాల సత్యం, గడీల బాబు, పొన్న మారుతి పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

-జోగిపేట మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ మహ్మద్ అసదుల్లా షరీష్

క్యాంపులో మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ మహ్మద్ అసదుల్లా షరీష్

జోగిపేట, జూలై 17, ప్రభాతవార్త:
విద్యార్థినీ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జోగిపేట మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ మహ్మద్ అసదుల్లాషరీష్ అన్నారు. బుధవారం అందోలు మహిళాపాలిటెక్నిక్ కళాశాలలో లీగల్‌అవేర్‌నెస్ క్యాంపు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చట్టాలకు అనుగుణంగా భవిష్యత్‌ను నిర్మించుకోవాలని, మంచిలక్ష్యాన్ని ఎంచుకుని అందుకు అనుగుణంగా కష్టపడి చదవాలని సూచించారు. పోక్సో చట్టం, బాల్యం వివాహాలచట్టం, భారతీయ న్యాయసంహిత, జువైనల్ జస్టిస్ తదితర చట్టాలపై ఆయన విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థిదశలో కొందరికి చట్టాలపై అవగాహనలేక తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చేలా బాగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా న్యాయవాదులు సార వెంకటేశం, మల్లేశం, జోగిపేట ఎస్ఐ పాండు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా నివారణకు అవగాహన

-వైద్య సిబ్బందితో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, జూలై 16, ప్రభాతవార్త:
ఆగస్టు 10వ తేదీనుంచి 25వ తేదీవరకు నిర్వహించే జాతీయ ఫైలేరియా వారోత్సవాలను పురస్కరించుకుని ఫైలేరియా నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి సూచించారు. బుధవారం డివిజన్ వార్డ్ కార్యాలయంలో పిహెచ్‌సి వైద్యులు, సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సింధూ ఆదర్శ్‌రెడ్డి పాల్గొని వైద్యులకు పలు సూచనలు చేశారు. ఫైలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వం ఉచితంగా సరఫరాచేస్తున్న డిఈసి, ఆల్బెండజోల్, ఇవెర్మెక్టిన్ మాత్రలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో రామచంద్రాపురం ప్రైమరీ హెల్త్ కేర్ డాక్టర్ కల్పన, బస్తీ దవఖాన డాక్టర్ స్రవంతి, ఆఘూతోష్, సిబ్బంది భాస్కర్‌రెడ్డి, మల్లేశం, ఎఎన్ఎం సారా, సూపర్‌వైజర్ సరిత, ఎల్ఐజి, విద్యుత్‌నగర్ కాలనీల అధ్యక్షులు యాదగిరిరెడ్డి, అజీమ్, బిఆర్ఎస్‌నాయకులు నారాయణరెడ్డి, సర్కిల్ యూత్‌అధ్యక్షులు నర సింహ, మైనార్టీ కార్యదర్శి గౌస్, మైనార్టీ నాయకులు కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

-మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్

సిర్గాపూర్, జూలై 16, ప్రభాతవార్త:
విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతలక్ష్యాలను సాధించుకోవాలని మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వాసర్ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరేందుకు 10వ తరగతి తొలిమెట్టు అని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-పాలిటెక్నిక్ విద్యార్థులతో ఎస్ఐ కాశీనాథ్

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న రూరల్ ఎస్ఐ కాశీనాథ్

జహీరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:
పట్టణశివారులోని రంజోల్‌గ్రామ శివారులోని పాలిటెక్నిక్‌కళాశాలలో బుధవారం రూరల్ ఎస్ఐ ఎం కాశీనాథ్ సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సైబర్‌అవేర్‌నెస్, చైల్డ్‌మ్యారేజ్ యాక్ట్-2006, రైట్‌టు ఎడ్యుకేషన్ యాక్ట్-2009, చైల్డ్ లేబర్ యాక్ట్-2016, పిఓసిఎస్ఓ యాక్ట్-2012, మోటార్ వాహనాల యాక్ట్ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్ మృతులకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా: డిఈ

కొండాపూర్, జూలై 16, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై తండ్రీ కొడుకులు మృతిచెందిన ఘటనపై బుధవారం విద్యుత్ డిఈ లక్ష్మణ్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుల అజాగ్రత వల్లనే కరెంట్ షాక్ తగిలిందని స్పష్టంచేశారు. కరెంటుతీగలను తొలగించి ఇతరస్థలం వైపుకు మారుస్తామని అదేవిధంగా మృతులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఆయనవెంట నగేష్, వెంకట్ రెడ్డి, చంద్రయ్య, సొసైటీ చైర్మన్ శ్రీశైలం తదితరులు వున్నారు.

వసతిగృహంపై అధికారుల నిర్లక్ష్యం తగదు

-ఎస్సిసెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్

కూలిపోయిన బాలికల వసతిగృహం ప్రహరీగోడను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ ఎస్సి సెల్ నాయకులు

జహీరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:
జహీరాబాద్ పట్టణ పరిధిలోని లతీఫ్ రోడ్డులోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతిగృహం ప్రహరీ గోడ కూలి పక్షం రోజులు కావస్తున్నా అధికారులకు పట్టకపోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం బాలికల వసతిగృహాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. విద్యార్థినులకు ఎదురవుతున్న సమస్యలను బండి మోహన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి మోహన్ మాట్లాడుతూ గురుకులాల్లో, ఎస్సి వసతిగృహాల్లో అనేక సమస్యలు తాండవిస్తున్నాయని, సమస్యలపరిష్కారంలో సిఎం రేవంత్‌రెడ్డి తనకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణంలో ఎస్సి బాలికల వసతి గృహం 35సంవత్సరాల క్రితం నిర్మించారని, భవనం శిథిలావస్థలో ఉందని విచారం వ్యక్తం చేశారు. విద్యార్థినులు నిత్యం భయం గుప్పిట్లో వసతిగృహంలో రోజులు గడుపుతున్నారని విస్మయం వ్యక్తంచేశారు. కొత్తభవనం నిర్మించాలని, అప్పటివరకువిద్యార్థినులకు ఇతరభవనంలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కోహీర్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు జె.రవికిరణ్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్, ఎస్సిసెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు బండ్ల ఊరేగింపు

దుర్గమ్మ తల్లికి బండ్లు ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

సదాశివపేట, జూలై 16, ప్రభాతవార్త:
ఆషాఢమాసం పురస్కరించుకొని పట్టణంలోని అన్ని కాలనీలవారు బండ్ల ఊరేగింపు నిర్వహించారు. బుధవారం ఎడ్లబండ్లను అందముగా అలంకరించి డప్పువాయిద్యాలతో దుర్గమ్మ మందిరం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈబండ్ల ఊరేగింపులో పట్టణంలోని కాలనీల వారు పోటీపడి బండ్లను అలంకరణచేసి అమ్మవారి ఆలయంచుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అమ్మవారు తమను చల్లగా చూడాలని భక్తులు వేడుకొన్నారు. కార్యక్రమంలో మాజీకౌన్సిలర్ ఓదెల మాణిక్‌రావు, గడ్డం ప్రభు, విజయ్‌కుమార్‌యాదవ్, మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, రోహిత్, రాజశేఖర్, చిదానందం, నాగభూషణం, వధోని చంద్రశేఖర్, మోట్ల కుంట రవి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో పారిశుధ్యం పనులు

జోగిపేట, జూలై 17, ప్రభాతవార్త:
అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో వంద రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కల తొలగింపు, కూలిపోయే స్థితిలో ఉన్న భవనాల కూల్చివేత, భువన్ జియోటాగింగ్ కార్యక్రమాలను బుధవారంనాడు చేపట్టారు. వందరోజుల కార్యాచరణలో ఇది నలభై ఐదవ రోజు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఏ.రవిందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ.వినయ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి.నారాయణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిస్తా షెల్స్‌తో టిఎల్ఎం ప్రజెంటేషన్

సిర్గాపూర్, జూలై 16, ప్రభాతవార్త:
మండలపరిధిలోని వాసర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతిలో విద్యను ఆర్జిస్తున్న యోగిత పిస్తా షెల్స్ ద్వారా టిఎల్ఎం ప్రజంటేసన్‌చేసి తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో శభాష్ అనిపించు కుంది. గణితశాస్త్రం పీరియడ్‌లో పిస్తా షెల్స్‌తో టిఎల్ఎం ప్రజంటేషన్‌ను తయారుచేసిన విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, గణితం ఉపాధ్యాయులు రహీంలు ప్రత్యేకంగా అభినందించారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలిస్తున్న డిహెచ్ఎంఓ శ్రీరాం

చిన్నశంకరంపేట, జూలై 16, ప్రభాతవార్త:
వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరాం అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. రికార్డులు, ప్రయోగశాలను పరిశీలించారు. గ్రామాల్లో జ్వర సర్వే చేయాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి దోమలమందును పిచికారి చేయించేలా చూడాలన్నారు. టైఫాయిడ్, డెంగ్యూతో ఎవరైనా బాధపడుతున్నారా అని వైద్యాధికారి సాయి సింధూను ఆరాతీశారు. పాము, కుక్క కాటుకు మందును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యవహిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉన్నారు.

బొల్లారంలోని క్రీడాస్థల ప్రాంగణం స్వాధీనం

-జిల్లా యువజన, క్రీడా అధికారి కాశిం బేగ్

క్రీడా ప్రాంగణంలో క్రీడాశాఖ అధికారులు

పటాన్‌చెరు, జూలై 16, ప్రభాతవార్త:
గత కొన్ని సంవత్సరాల నుండి కబ్జాకు గురైన క్రీడాస్థల ప్రాంగణాన్ని కోర్టు ఉత్తర్వుల మేరకు సంగారెడ్డిజిల్లా క్రీడాశాఖ అధికారులు, రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారుల సంయుక్త సహకారంతో బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా యువజన, క్రీడా అధికారి కాశిం బేగ్ తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 254లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు కోసం 3వ తేదీ జూలై 2015లో 4.24 గుంటల స్థలాన్ని కేటాయించి, 9జూన్ 2017లో క్రీడాశాఖ అధికారులు పంచనామాచేసి ఆస్థలాన్ని క్రీడాప్రాంగణం కోసం ఏర్పాటుచేశారు. అయితే ఈ స్థలం తమదే అంటూ కొందరు వ్యక్తులు కోర్టుని ఆశ్రయించడంతో కోర్టు ఆస్థలంపై పూర్తిహక్కులు క్రీడాశాఖకే చెందుతుందని తీర్పు ఇవ్వడంతో బుధవారం క్రీడాశాఖ అధికారులు క్రీడాస్థల ప్రాంగణంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ క్రీడా ప్రాంగణం నిర్మాణంకోసం 2కోట్ల65లక్షల రూపాయలను కేటాయించినట్టు అధికారులు తెలిపారు. ఈ క్రీడాప్రాంగణానికి మహాత్మాగాంధీ క్రీడా ప్రాంగణం అని నామకరణం చేసినట్లు, అలాగే ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో మినీ స్టేడియం ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి సంబంధించిన పనులు ప్రారంభించనున్నట్లు క్రీడాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి.కిషన్, బొల్లారం, సిఐ రవీందర్‌రెడ్డి, జిన్నారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ, సీనియర్ అసిస్టెంట్ అభినవ్‌కుమార్, మున్సిపల్ ఆర్ఓ నరసింహులు, ఎస్ఐలు దశరథ, కిష్టారెడ్డి, వార్డు ఆఫీసర్స్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

తాను మరణిస్తూ... ఇద్దరికి వెలుగునిచ్చి...

చిన్నశంకరంపేట, జూలై 16, ప్రభాతవార్త:
అన్నిదానాల కన్నా, నేత్రదానం మిన్న. మనం చనిపోయిన తరువాత దేహం మట్టిలో కలిసిపోతుంది. అలాకాకుండా మనం చనిపోయిన తరువాత మన కళ్లను కంటిచూపు లేక బాధపడుతున్న వారికి దానం చేస్తే ఇద్దరు వ్యక్తులకు ప్రపంచాన్ని చూసే అవకాశం కల్పించినవారం అవుతాము. ఇప్పుడు అదేపని చేశారు మండలపరిధిలోని చందంపేటకు చెందిన శెట్టి కాశీపతి కుటుంబసభ్యులు. గ్రామానికి చెందిన కాశీపతి (60) అనారోగ్యసమస్యతో బాధపడుతూ మంగళవారం మృతిచెందాడు. లయన్స్ క్లబ్ సహకారంతో భాగ్యనగరంలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి శెట్టి కాశీపతి రెండు కళ్లను అందించారు అతని భార్య పార్వతి, కూతురు జయశ్రీలు. తాను మరణిస్తూ,నఇద్దరు జీవితాల్లో వెలుగునింపిన కాశీపతిని, ఆయన కుటుంబ సభ్యులను గ్రామస్థులు అభినందించారు.